# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 05 ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లా యంత్రాంగం సమకూరుస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిరంతర సాధనతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇక్కడ విద్యార్థుల జిమ్నాస్టిక్స్ సాధనను, పాఠశాలలో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలు వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. విద్యార్థుల రోజువారి ప్రాక్టీస్, ఆహార మెనూ తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# మీ కాళ్లు మొక్కుతా మాకు న్యాయం చేయండయ్యా

### రోడ్డెక్కి రోధించిన బాధిత కుటుంబాలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మొగిలిపేట గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మరణించిన కుటుంబాలను కదిలిస్తే ప్రతి ఇంట కన్నీటి గాథలే ఉన్నాయి. మరణించిన వారిలో అసలే నిరుపేద కుటుంబాలు కనిపించిన పిల్లలను పోషించుకోవడం కొందరి బాధ్యత అయితే, కన్న తల్లిదండ్రులకు ఆసరాగా ఉండేందుకు చదువుకుంటూనే ఓ చిన్నారి కూలీ పనుల కోసం వెళ్లి మృత్యువాత పడిన గాదా ఆ కుటుంబంలో క్షోభను మిగల్చడంతో ఎవరిని కదిలించిన కన్నీటి పర్యంతాలు రోదనలు ప్రత్యక్షమిస్తున్నాయి. కాగా బుధవారం ఘటనకు దారి తీసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృత్యువాత పడిన తమ కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ బాధిత కుటుంబాల సభ్యులు, మద్దతుదారులు ,గ్రామంలోని ప్రధాన రహదారి రోడ్డుపై ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న మల్లాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిలువరించినప్పటికీ ససిమేరా అనడంతో ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం అందించారు. మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ బాధిత కుటుంబాల సభ్యులతో మాట్లాడినప్పటికీ ఆవేదనకు గురైన బాధిత కుటుంబాల సభ్యులలోని కొందరు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. సార్లు మీ కాళ్లు మొక్కుతా మాకు న్యాయం చేయండి అంటూ మరణించిన కుటుంబాల సభ్యులు పోలీసుల కాళ్లపై పడి వేడుకుంటూ రోదించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సుమారు మూడు గంటలకు పైగా రోడ్డుపై ధర్నా చేపట్టడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగగా అప్రమత్తమైన పోలీసులు వాహనాలను దారి మళ్ళించారు. చివరకు మరణించిన కుటుంబాలకు ప్రమాదానికి కారణమైన బాధ్యులు నష్టపరిహారం చెల్లిస్తామని తెలపడంతో ధర్నాను విరమింప చేశారు. కాగా మృతి చెందిన నాలుగు కుటుంబాల్లో ఒక్కొక్కరి గాథ వర్ణనాతీతం కావడంతో ఇటు అధికారులకు గానీ అటు ప్రజా ప్రతినిధులని ఆలోచింపజేసింది. ధర్నా సమయంలో శాంతి భద్రతలకు ఇబ్బందులు తలెత్తకుండా మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తో పాటు మల్లాపూర్ మెట్పల్లి , కోరుట్ల ఎస్ఐలు అనిల్ యాదవ్, పబ్బ కిరణ్ కుమార్, చిరంజీవి, పోలీస్ సిబ్బంది విధులను నిర్వర్తించారు.

### పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలకు
## ఏర్పాట్లు చేయాలి: ఇన్‌చార్జి కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి బుధవారం పరిశీలించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ స్కూల్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న మున్సిపల్ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం చేసుకున్న ప్లాన్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పరిశీలించారు. స్కూల్, కళాశాల ఆవరణల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. అలాగే సిరిసిల్ల, వేములవాడ పట్టణంలోని సీ నారాయణరెడ్డి కళామందిరాల్లో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ హాల్‌లో భద్రతా ఏర్పాట్లు, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం చదును చేస్తున్న స్థలాన్ని సందర్శించారు. ఈ పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

### భూ రికార్డులపై భరోసా కల్పించేలా
## పని చేయాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** భూ రికార్డుల పై రైతులకు, యాజమాన్యులకు భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్ లు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న 61 మంది సర్వేయర్లకు ధృవీకరణ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. భూ భారతి చట్టం నియమ నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్న విధంగా భూములకు భూ దార్ ప్రవేశపెడతామని మాట ఇచ్చామని, దీని కోసం అవసరమైన మేర లైసెన్స్ సర్వేయర్‌లు అందుబాటులో ఉండే విధంగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి ప్రైవేట్ సర్వేయర్ లను ప్రవేశపెట్టామని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ లుగా పనిచేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థి నుంచి దరఖాస్తుల స్వీకరించి మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీయూ ద్వారా నిర్వహించిన పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశామని అన్నారు.రెండవ విడత లో మరో 6 వేల మధ్య అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని , నేడు మన పెద్దపల్లి జిల్లాలో అర్హత సంపాదించిన 61 మంది అభ్యర్థులకు లైసెన్సులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ లను మండలాల వారీగా ప్రతి అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామని అన్నారు.భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు రోవర్స్ సామాగ్రి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి సోమేశ్వర్,ఆర్.డి.ఓ. గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక సమ్మె లో సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కచ్చకాయల సదానందం , తుమ్మల రాజిరెడ్డి, నూనె కొమురయ్య, ఐ.క్రిష్ణ, పెద్దపల్లి సత్యనారాయణ లు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో ఉన్న కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చిందని, ఇట్టి లేబర్ కోడులను ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయడం కోసం పరిశ్రమల యాజమాన్యాలు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. కొత్త లేబర్ కోడ్ లు కార్మికుల హక్కులను హరిస్తాయని, కార్మిక వర్గం కు నష్టం జరిగే ఇట్టి లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 న సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చాయని కనుక సింగరేణి లో కూడా సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జేఏసీ కార్మిక సంఘాల నాయకులు మద్దీ ఎల్లా గౌడ్, వై వి రావు, ఎం ఎ గౌస్, నరహరి , రాజమౌళి , వడ్డెపల్లి శంకర్, నరేశ్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు స్టార్ పెర్ఫార్మర్ అవార్డు




ప్రజాపక్షం/పెద్దపల్లి : జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి ప్రతినెల వారి పనితీరు ఆధారంగా స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఫిబ్రవరి నెలకు గాను డాక్టర్ సాయి భవాని మరియు లాబ్ టెక్నీషియన్ పి. అజయ్ లకు వారి వారి విభాగంలో ప్రత్యేక ప్రతిభ కనబర్చినందుకు స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఇవ్వడం జరిగిందని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్ కుమార్, ఆర్ ఎం ఓ, జమున నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా శస్త్ర చికిత్సలు : గోదావరిఖని పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలు కడుపు నొప్పితో బాధపడుతూ పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రాగా వైద్యులు డాక్టర్ అమర్ సింహారెడ్డి ఆధ్వర్యంలో అన్ని పరీక్షలు నిర్వహించి లాప్రోస్కోపిక్ ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహించి వారిని ప్రాణాపాయం నుండి కాపాడారని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్సలో పాల్గొన్న డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రామం, డాక్టర్ భవాని లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం, 2డికో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ సేవలను జిల్లా ప్రజల వినియోగించుకోవాలని, సేవలలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తనను నేరుగా సంప్రదించాలని తెలిపారు.

## జాతీయ సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/కరీంనగర్: కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు ప్రజా, వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కకోడ్లను వెంటనే రద్దు చేయాలని 12వ తేదీన జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బుధవారం బొమ్మకల్ గ్రామంలోని సిమెంట్ గోదాముల వద్ద కార్మికులు సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షుడు జంగము తిరుపతి యాదవ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను వాటాల అమ్మకం అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర పెంచాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించాలని, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పని చేస్తున్న హమాలి ఇతర రంగాల కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలి. ఈ కార్యక్రమంలో సిమెంటు గోదాం అమాలి సంగం ఏఐటీయూసీ నాయకులు బాగోతం వీరయ్య, కొమురయ్య, శ్రీనివాస్, ఐలయ్య, రాములు గౌడ్, శ్రీనివాస్ కొమురయ్య కార్మికులు పాల్గొన్నారు.

## వాకర్స్ సమస్యలు పరిష్కరిస్తాం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం రోజున వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మార్నింగ్ వాక్ లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ వాకర్స్ కోసం గ్రౌండ్లో ట్రాక్ నిర్మాణం చేపడతామని తెలిపారు. పాత గదులను కూల్చివేసి గ్రౌండ్ను వెడల్పు చేస్తామని చెప్పారు.అలాగే గ్రౌండ్లో డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తామని వివరించారు. వ్యాయామ కోసం ప్రత్యేక జిమ్ తో పాటు ఇన్స్ట్రుమెంట్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. తాను చదివిన కాలేజీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఇది తన అదృష్టమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైస్కూల్ కు కొత్త భవనం నిర్మిస్తున్నట్లు వివరించారు. సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని 2 సంవత్సరాల కాలంలో రూ.20 కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు రూ .15 కోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. పెద్ద చెరువును 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి రూ.4 కోట్లతో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తామని, కొత్త మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టెపల్లి క్రాసింగ్ వరకు రూ. 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలు తమ పనితీరును, అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసింది మేమే.. గెలిచేది మేమే

ప్రజాపక్షం/చొప్పదండి: మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న చొప్పదండిని మున్సిపల్గా అప్గ్రేడ్ చేసి అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీ అని, ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది బిఆర్ఎస్ జెండా అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ అభ్యర్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్లు ధీమా వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలోని రెండో వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాదూరి సరోజనకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, గెల్లు శ్రీనివాస్ యాదవ్లు పాల్గొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్గా అప్గ్రేడ్ చేసి కోట్లాది నిధులు వెచ్చించి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నా బిఆర్ఎస్ పార్టీ హయంలో నిర్మాణం చేసిన సెంటర్ లైటింగ్ పనులను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పూర్తి చేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో చొప్పదండి పట్టణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్రెడ్డి, పట్టణాధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్, మాజీ జడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య, బీసవేణి రాజశేఖర్ తదితరులున్నారు.

## పోలీసులపై చర్యలు తీసుకోవాలి

ఎస్సి కమిషన్కు వినతి

ప్రజాపక్షం/వీణవంక: పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వీణవంక గ్రామ సర్పంచ్, దళిత మహిళ దాసారపు సరోజన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఫిర్యాదు చేశారు. తన పట్ల పోలీసు అధికారులు అనుచితంగా ప్రవర్తించి అవమానించారని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల సర్పంచ్ సరోజన సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం ఆలయానికి వెళ్లిన సమయంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ సహా ఇతర సిబ్బంది ఆమెను అడ్డుకున్నారు. ఒక ప్రజా ప్రతినిధి అని సైతం చూడకుండా మొక్కులు చెల్లించుకోనివ్వకుండా పోలీసులు ప్రవర్తించిన తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పేరుతో పోలీసులు ఒక దళిత మహిళా ప్రజా ప్రతినిధి హక్కులను కాలరాశారని, ఎస్సీ మహిళ కావడంతోనే కావాలని అడ్డుకున్నారని, ఇది రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని వాపోయారు. కార్యక్రమంలో నీల శ్రీకాంత్, హాసీనా, సజ్జు పాష, ప్రశాంతి, భోగం అనిల్, రెడ్డి రాజుల కళ్యాణి బిక్షపతి, దాసరపు కొమురయ్య, రాయిశెట్టి లత శ్రీనివాస్, భాను చందర్, దాసారపు రాధాకృష్ణ, గ్రామస్తులున్నారు.

## ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళం అందజేత

ప్రజాపక్షం/రామడుగు: మండల కేంద్రం లోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మింస్తున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి కరీంనగర్ ఆదర్శ మోటార్స్ సంస్థల చైర్మన్ బూరుగు సత్యనారాయణ గౌడ్ తన వంతు విరాళాన్ని ఒక లక్ష రూపాయలు సర్పంచ్ మొయిస్ ద్వారా సంఘం సభ్యులకు బుధవారం అందజేశారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న గుడి నిర్మాణం గురించి సర్పంచ్ మొయిస్ బూరుగు సత్యనారాయణ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి తన వంతు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు సర్పంచ్ మొయిస్ ను సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం ప్రెసిడెంట్ గోనేపెల్లి రాజయ్య గౌడ్, అనుపురం తిరుపతి గౌడ్, అనుపురం రాజయ్య గౌడ్, పూరేళ్ళ తిరుపతి గౌడ్, పూరేళ్ళ మనోజ్ గౌడ్, గోనేపెల్లి లచయ్య గౌడ్, గోనేపెల్లి దినేష్ గౌడ్, అనుపురం పరుశురాం గౌడ్, అనుపునురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/కరీంనగర్: చొప్పదండి నియోజకవర్గం గుమ్లాపూర్ లో గురువారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ కు కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికలను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరవుతున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలంలోని 14 గ్రామాలు, కొత్తపల్లి మండలంలోని ఆరు గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ప్రజలు వేలాదిగా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి గుమ్లాపూర్ రావడం శుభ సూచికమని రాష్ట్రంలో చేపడుతున్న బృహత్తర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిపారు.

## ముగిసిన సిఎం కప్ క్రీడా పోటీలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండల,మున్సిపాలిటీ స్థాయిలో రెండు రోజులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో అనేక మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ క్రీడా పోటీలను పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్ పరిశీలించి, క్రీడాకారులను పరిచయం చేసుకుని వారి ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని ఆయన తెలిపారు.ముగింపు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రాజయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ ప్రాంతాల యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీల ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, సంధ్య, శ్రీవాణి, వెంకటేష్, ఆసియా బేగం, సత్యం, సతీష్, సంపత్, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశాయిపల్లిలో గ్రామ మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/వీణవంక: వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు కాగా బుధవారం గ్రామ సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుధాకర్, సిసి తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల హక్కులకు అడ్డం పడడం మానుకోవాలి

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల :** పార్టీ ఫిరాయింపుపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండి ఇకనైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కులకు అడ్డం పడడం మానుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి హితవు పలికారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంధిరా భవన్‌లో బుధవారం జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇప్పటికైనా ఏపార్టీలో ఉన్నారో తెలుసుకుని తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని తెలియజేయడం సంతోషమన్నారు. చట్ట సభలకు ఎన్నికైన వారు ఎవరైనా సరే రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలన్నారు. అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నానని చెబుతున్న ఎమ్మెల్యే పక్కింటికి కన్నం వేయడంలాంటిదేనన్నారు. గత 20 నెలల్లో జగిత్యాల ప్రాంత అభివృద్ధికి చేసింది ఏమిటో తెలియజేయాలని సంజయ్ కుమార్‌ను ప్రశ్నించారు. కార్యకర్తల పోరాట ఫలితంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆ ఫలాలను కార్యకర్తలు పొందాలన్నారు. గత 10 సంవత్సరాలుగా పోరాటం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు టికెట్లు రాకుండా చేసిన వ్యక్తి సంజయ్ కుమార్ కాదా అని ప్రశ్నించారు. జగిత్యాల ప్రజలు అంతా గమనిస్తున్నారని ఎన్నికల్లో మార్పు కోరుకునేందుకు సిద్దగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టడం మానుకుని బుద్ధిగా మెదలుకునేలా సంజయ్ కుమార్ అడుగులు వేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, దుర్గయ్య, అశోక్, రాధాకిషన్ రావు, విజయ లక్ష్మి , జయశ్రీ, చాంద్ పాష ఉన్నారు.

# ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** వ్యవసాయ పనులకు కూలీలుగా వెళ్లి ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా నష్టపరహారం అందించాలని బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ బోయిని హనుమాన్లు బుధవారం ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం మానవతా దృక్పథం తో మరణించిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, గాయపడిన వారికి ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం అందించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ప్రభుత్వంలోని పెద్దలు చొరవ చూపాలని అన్నారు.

# ముగిసిన మండల స్థాయి సిఎం కప్ పోటీలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పీఎం శ్రీ పాఠశాలలో ప్రారంభమైన సీఎం కప్ పోటీలు బుధవారం నాటికి విజయవంతంగా ముగిసినట్లు ఎంఈఓ బండారి మధు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులు ఈనెల 5 న కోరుట్ల కాలేజీ గ్రౌండ్లో జరిగే కాన్స్టెన్సీ లెవెల్ సీఎం కప్ పోటీలు ఈనెల ఐదు న ఖో ఖో, కబడ్డీ 6న వాలీబాల్ ,అథ్లెటిక్స్ 7న మన చెస్, బ్యాట్మింటన్, యోగ పోటీలు జరుగుతాయని ఎంఈఓ మధు తెలిపారు. విద్యార్థులు చదువులో బాగా రాణించడంతోపాటు శారీరకంగా, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో ఉపయోగకరమని విద్యార్థులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ మాదరాజు,డాకూరి రవి, అనిత, అనూష, ముత్యం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘ భవన నిర్మాణం తొందరగా చేపట్టాలి

## తహసీల్దార్ వరప్రసాద్

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** ప్రభుత్వం కేటాయించిన మహిళా సంఘ భవన నిర్మాణాలు తొందరగా చేపట్టాలని ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్ అన్నారు.ఇబ్రహీంపట్నం మండలంలోని పకీర్ కొండాపూర్ గ్రామంలో బుధవారం సంఘ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ తోట రమేష్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ నిర్మాణానికి ఉపాధి హామీ నిధులు 10 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని ఏపిఎం శంకర్ తెలిపారు. సంఘ భవన నిర్మాణంలో ఏమైనా సహకారం అవసరమైతే నేరుగా మమ్ములను సంప్రదించాలని తహసిల్దార్ నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కొమురయ్య, ఏపిఎం అల్లె శంకర్, సిసి రాజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,శ్రావణి,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోనే ఉన్నా కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నా

## జగిత్యాల అభివృద్ధే నా ఆరాటం

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల :** నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతె రోడ్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా నేను చేపట్టిన అభివృద్ధి పనులు కంటికి కనబడుతున్నాయన్నారు. సొంత లాభం కాకుండా కేవలం అభివృద్ధి కోసమే, ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో జిల్లా కేంద్రంలో అబివృద్ధి పనుల చేసట్టేందుకు రూ.62.5 కోట్ల నిధులు తీసుకవచ్చానన్నారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తూ గత ప్రభుత్వాన్ని ఏనాడు విమర్శించలేదన్నారు. జిల్లా కేంద్రంలో ప్రధాన సమస్యగా ఉన్న యావర్ రోడ్డు వెడల్పుకు తన వంతుగా కృషి చేస్తున్నాని వవరించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశ పెట్టి విప్ జారీ చేస్తే మద్దతు ఇస్తానన్నారు. జగిత్యాల అభివృద్ధే నా ప్రధాన అరాటమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు గట్టు సతీష్, గిరి నాగభూషణం, చంద్రశేకర్ గౌడ్, దామోదర్ రావు, సుధాకర్, నాగయ్య, మల్లిఖార్జున్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

# జోరందుకున్న పురపోరు



**ప్రజాపక్షం/ధర్మపురి :** పురపాలక ఎన్నికల ప్రచారాం బుధవారం జోరందుకుంది.ఏ వీధి చూసినా వివిధ పార్టీల అభ్యర్థులు, వారి మద్దతుదారులతో సందడి నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగారు.వివిధ వార్డులనుండి బరిలో ఉన్న అభ్యర్థులతో కార్నర్ మీటింగ్ ద్వారా ఓటర్లను కలిసారు.పట్టణంలోని ముదిరాజ్ కాలనీలో 1,9 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం చేస్తూ తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,గత రెండేళ్ళలో చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో ఉన్నది జవాబుదారీతనం ఉన్న ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే మరింత పట్టణాభివృద్ధి సాధ్యమన్నారు. మరో వైపు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ సైతం బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ఉధృతం చేశారు.బుధవారం6,10 వార్డులలో అభ్యర్థులతో కలిసి ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులను నమ్మవద్దని తెలిపారు. గత రెండేళ్ళలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని,మూడేళ్ళలో రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. అత్యధిక స్థానాల్లో గులాబీపార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.

# బాధిత కుటుంబానికి మాజీ మంత్రి కొప్పుల ప్రగాఢ సానుభూతి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చందోలి గ్రామ మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్ మాతృమూర్తి భూలక్ష్మి మరణించగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం భూలక్ష్మి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు . వారి వెంట మాజీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్ ,మాజీ వైస్ ఎంపీపీ అవుల సత్యం ,మాజీ ఏఎంసీ చైర్మన్ కాంపల్లి హన్మాండ్లు ,వొరగంటి అశోక్ రావు , బల భక్తుల కిషన్ ,కలకోట సత్యం ,బొలిశెట్టి లక్ష్మ ణ్ ,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు .

# స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్‌పై అవగాహన

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంమండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి, తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకి మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్ కార్యక్రమం పైన అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఐదు పాఠశాలలో జడ్.పి.హెచ్.ఎస్ ఇబ్రహీంపట్నం పాఠశాల ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకి నేలలో వివిధ పోషకాలు వాటి ఉపయోగం గురించి వివరించారు. అలాగే రైతు స్థాయి లో మట్టి నమూనా సేకరణ విధానం గురించి మట్టి నమూనా సేకరణ విధానంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ ,ఏఈఓ వినోద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాయమాటలను నమ్మవద్దు

## మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

**ప్రజాపక్షం/ధర్మపురి :** మోసపూరిత వాగ్దానాలు,మాయమాటలతో గద్దెనెక్కి పాలనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలకు సూచించారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈశ్వర్ బుధవారం ధర్మపురి పట్టణంలోని 6వ వార్డు,10వ వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్ళలో ధర్మపురి లోని ఏవార్డులోనూ అభివృద్ధి జరగలేదని ఎన్నికల సమయంలో అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ నాయకులు మాయమాటలతో మభ్యపెడతారని వారిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.మోసపు మాటలు చెప్పేవారికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. అధికార బలానికి, బెదిరింపులకు భయపడొద్దని గట్టిగా నిలబడి కొట్లాడుదామని ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి రఘువీర్ సింగ్,ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్ కుమార్,సంగి సత్తెమ్మ,వొడ్నాల మలేశం పాల్గొన్నారు.



# మల్లాపూర్ లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి మల్లాపూర్ మండల అధ్యక్షుడిగా ముత్యంపేట గ్రామానికి చెందిన రేవెల్లి తిరుపతిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని కెఎంఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా రేవెల్లి తిరుపతిని, సెక్రటరీగా పుంద్ర శశికాంత్ రెడ్డి ,కోశాధికారిగా మిల్క నవీన్ రెడ్డి లను ఎన్నుకున్నారు. కాగా మెట్పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ శివరాజ్ కోదండరాం వైస్ గవర్నర్ మోర బద్రేశం, కార్యవర్గ సభ్యులు గడ్డం లక్పతి రెడ్డి, మండ స్వామి, శివప్రసాద్,లక్ష్మి రెడ్డి కార్తిక్, మాధవరెడ్డి ,తదితరులు ఉన్నారు.

# కోదండ రామాలయంలో చోరీ

**జగిత్యాల/ప్రజాపక్షం :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులోని డీఎస్పీ కార్యాలయం సమీపంలో ఉన్న కోదండ రామాలయంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని దొంగలు ఆలయంలోకి చొరబడి హుండీతో పాటు బీరువాను పగుల గొట్టి తులం బంగారం, 25 తులాల వెండి ఆభరణాలు దోచుకవెళ్లారు. ఆలయ అర్చకులతో పాటు కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ఈ ఆలయంలో గత 8 సార్లు చోరీ జరిగి గుర్తు తెలియని దొంగలు విలువైన ఆభరణాలు దోచుకవెళ్లారు. రాత్రి వేళల్లో పోలీసుల మరిన్ని బీట్లు పెంచి దొంగతనాలను అరికట్టాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

# జగిత్యాల కాంగ్రెస్‌లో రెబల్స్

### జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్‌ల మధ్య పైచేయి ఎవరిదో
### పట్టు సాధించేందుకు కమలనాథుల పోరాటం
### రంగంలోకి దిగిన ఎఐఎఫ్‌బి, ఎఐఎంఐఎం, సిపిఐ, జనసేన




**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల మున్సిపల్ ఎన్నికలు రోజురోజుకో మలుపు తిరుగుతున్నాయి. నిన్న, మొన్నటి వరకు టికెట్ల కేటాయింపు, బి ఫారంల జారీ విషయంలో జీవన్, సంజయ్‌ల అనుచరులు మధ్య మాటలు తూటాలుగా పేలాయి. ఉప సంహరణల అనంతరం బరిలో మిగిలిన అభ్యర్థుల వివరాలతో పాటు గుర్తులను ఎన్నికల అధికారులు కేటాయించారు. జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా చైర్ పర్సన్ స్థానాన్ని బిసి మహిళకు కేటాయించారు. దీంతో చైర్ పర్సన్ పదవీని చేజిక్కించుకునేందుకు నాయకులు తమ అనుచరులతో పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేయించారు. దీంతో జగిత్యాల మున్సిపల్‌లో 50 వార్డులకు గాను 254 మంది అభ్యర్థులు బరిలో ఉండడంతో పోటీ రసవత్తరంగా మారింది.

**కాంగ్రెస్‌లో రెబల్స్...**
జగిత్యాల మున్సిపల్‌లో జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్‌ల అనుచరులు కౌన్సిలర్ స్థానాలను దక్కించుకునేందుకు గాను పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో సంజయ్ కుమార్ 35కు పైగా, జీవన్ రెడ్డికి 15కు పైగా టికెట్లను జిల్లా కాంగ్రెస్ కమిటీ కేటాయించింది. దీంతో టికెట్ దక్కుతుందని భావించి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు భీఫారం లభించలేదు. ఎలాగైనా పోటీలో ఉండి గెలువాలనే పట్టుదలతో పలువురు కాంగ్రెస్ పార్టీ రెబల్స్‌గా స్వతంత్ర్య అభ్యర్థులుగా రంగంలోకి దిగడంతో టికెట్లు దక్కించుకున్న అభ్యర్థులకు గుబులు రేపుతోంది. 50 స్థానాల్లో ఏకంగా 91 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

**పట్టు సాధించేందుకు కమలనాథుల పోరాటం...**
జగిత్యాల మున్సిపల్‌లో పట్టు సాధించేందుకు కమలనాథులు మరోసారి పోరాటం చేస్తున్నారు. 50 వార్డుల్లో 46 మంది బరిలో ఉండగా సీనియర్ కార్యకర్తలకు టికెట్లు లభించకపోవడంతో పార్టీ నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూనే వారు స్వతంత్రులుగా రంగంలోకి దిగారు. గత ఎన్నికల్లో బిజెపి కేవలం మూడు స్థానాలను మాత్రమే దక్కించుంది. ఈ సారి కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు, రెబల్స్ బెడదను అనుకూలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తుందని బీజేపీ నాయకులు పేర్కొంటున్నారు.

**రంగంలోకి దిగిన ఎఐఎఫ్‌బి, ఎఐఎంఐఎం, సిపిఐ, జనసేన...** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఎఐఎఫ్‌బి, ఎఐఎంఐఎంతో పాటు సిపిఐ, జన సేన పార్టీలు పోగా వేసేందుకు తమ ప్రయత్నాలను మొదలు పెట్టారు. ఎఐఎఫ్‌బి ఆరు స్థానాల్లో, ఎఐఎంఐఎం ఎనిమిది స్థానాల్లో, సిపిఐ ఒక స్థానంలో, జన సేన పార్టీ రెండు స్థానాల్లో బరిలో ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల తమ ప్రచారాన్ని మరింత ముమ్మురం చేశారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రంలోని సాదు వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో వివిధ గ్రామాలకు చెందిన 135 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను తహశీల్దార్ సుజాత చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఎంసీ చైర్మన్ బేగం గౌస్, కాంగ్రెస్ మండల సర్పంచ్ ఫోరంల అధ్యక్షులు నర్సయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ఫిబ్రవరి 12నా దేశ వ్యాప్తంగా జరిగే సర్వ త్రిక సమ్మెకు మద్దతుగా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు హాజరై మాట్లాడుతూ, దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పరిపాలన కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకుడు అనవేణి భూదన్న, యాదన్న, శంకరన్న, మల్లయ్య, రాజేందర్, బాలరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం సీతంపల్లి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ ఇంద్ర కృష్ణవేణి సదానందం తెలిపారు. బుధవారం సీతంపల్లి గ్రామంలోని పలు వీధుల్లో డ్రైనేజీల్లో పూడికతీత పనులను సర్పంచ్ పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు డ్రైనేజీల నిర్వహణపై అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆయా వీధుల్లోని ప్రజలు సైతం పరిశుభ్రతపై సహకరించాలని, తడిపొడి చెత్తను వేర్వేరుగా వేయాలని సూచించారు. వారి వెంట వార్డు సభ్యులతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## అన్నలా తోడుంటా.. అభివృద్ధి చేస్తా

### 24వ వార్డు బిజెపి అభ్యర్థి రాపల్లి శ్రీధర్ హామీ

**ప్రజాపక్షం/వేములవాడ:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ పట్టణంలోని 24వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రాపల్లి శ్రీధర్ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. బుధవారం వార్డులోని ప్రతి వీధిలో, ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్లను కలిసి తన కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గతంలో సుభాష్ నగర్ కౌన్సిలర్‌గా ప్రజలకు సేవ చేసిన అనుభవం తనకు ఉందని, అదే స్ఫూర్తితో ప్రస్తుతం 24వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా శ్రీధర్ మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల కల్పనే తన తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. మురుగునీటి సమస్య పరిష్కారానికి డ్రైనేజీలు, కొత్త సీసీ రోడ్లు, రాత్రి వేళల్లో ఇబ్బంది లేకుండా వీధి దీపాలు మరియు స్వచ్ఛమైన మినరల్ వాటర్ ఇంటింటికి పంపిణీ చేస్తానని పేర్కొన్నారు. వార్డు ప్రజలందరూ నా కుటుంబ సభ్యులేనని, ఏ సమస్య వచ్చినా ఏ సమయంలోనైనా మీ ఇంట్లో ఒక అన్నలా, తమ్ముడిలా, మీ తోబుట్టువులా మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రాపల్లి శ్రీధర్ అన్నారు. ఈ ప్రచారంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు రాపల్లి శ్రీధర్ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేయండి... అభివృద్ధికి పట్టం కట్టండి

### కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయండి అభివృద్ధికి పట్టం కట్టండని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ విజ్ఞప్తి చేశారు. వేములవాడ దేవస్థానం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లు నిధులు వెచ్చించి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల వేములవాడ పట్టణానికి భక్తుల తాకిడి పెరిగి పట్టణవాసులకు ఆర్థిక వెసులుబాటు కలిగిందన్నారు. ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం, రేషన్ కార్డు లేని వానికి రేషన్ కార్డులు మంజూరు చేశారని, సన్న వడ్లకు ఐదు వందల బోనస్, రైతు భరోసా ను న్యాయంగా రావలసిన వారికి వర్తింపజేయడం, దాదాపు డెబ్బై ఐదు వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం లాంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువచ్చింది అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని బలోపేతం చేయాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడను మరింత అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గోటికార్ కిషన్ జీ కోరారు.

## అన్ని వర్గాలకు సమాన అవకాశాలు

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల/ప్రజాపక్షం :** సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సోషల్ జస్టిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు పరుస్తుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగ, చట్ట పరంగా లభించే హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సామాజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవ ప్రదమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. అనంతరం సోషల్ జస్టిస్ డే ప్రతిజ్ఞ నిర్వహించగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, రాజ గౌడు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత, మైనార్టీ అభివృద్ధి అధికారి చిత్రు, సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి రాము తదితరులు ఉన్నారు.

## నెలలు గడిచిన ఉపాధి కూలీలకు అందని డబ్బులు

**ప్రజాపక్షం/ముత్తారం :** ఉపాధి హామీ కూలి పనికి వెళ్లి నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ కూడా తమకు ఉపాధి హామీ కూలీ డబ్బులు రాలేదని తమకు రావలసిన డబ్బులు వెంటనే చెల్లించాలని ఉపాధి హామీ కూలీలు డిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగవెల్లి జగదీశ్వర్ మాట్లాడుతూఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మొక్కలు నాటేందుకు పదిమంది సభ్యులు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి వారం రోజులుగా గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో మొక్కలు నాటిన కూలీలకు డబ్బులు రావడం కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో వారం రోజులపాటు పనిచేసి సుమారుగా ఎనిమిది నెలలు గడిచిన కూడా డబ్బులు రావడం లేదని హరిపురం గ్రామానికి చెందిన నాగవెల్లి జగదీశ్వర్ వాపోయారు. ఇదే విషయంపై ఉపాధి హామీ కూలీలు సంబంధిత అధికారులను అడిగినా కూడా స్పందించడం లేదని ఆయన తెలిపారు. అలాగే తమ గ్రామంలో ఉపాధి హామీ పనిచేయడానికి దరఖాస్తు చేసుకోవాలని గ్రామ వాట్సప్ గ్రూపులో సమాచారం పెట్టినప్పటికీ కూలీలు పనికి వెళ్లాలంటే ఆందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కూలీలకు డబ్బులు అందించాలని ఉపాధి హామీ కూలీలు కోరారు.

## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై వేములవాడ ఎఎస్‌పి సమీక్ష

**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను వేములవాడ ఏ ఎస్ పి రుత్విక్ సాయి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్లేస్‌లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన వివిధ ప్రదేశాల్లో పరిశీలించారు. అనంతరం ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయంలో శివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవోని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఎస్పి తో పాటు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఈఈ రాజేష్ వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ ఆలయానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఏ ఎస్ పి రుత్విక్ సాయి అధికారులకు సూచించారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలి

### బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**ప్రజాపక్షం/జగిత్యాల :** కాంగ్రెస్ పార్టీతో పనిచేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని అంటున్న సంజయ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో బుధవారం విద్యాసాగర్ రావు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాల ఎమ్మెల్యే ఒక రోజు కాంగ్రెస్ అని మరో రోజు బీఆర్ఎస్ అని మాట్లాడడం చూస్తుంటే ప్రజలను మోసం చేయడమేనన్నారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పెల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీలను బీఆర్ఎస్ కైవసం చేసుకునేలా ముందుకు వెళుతున్నామన్నారు. అనంతరం మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్‌లోనే ఉన్నా అనడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ కండువా కప్పుకుని ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఐల్నేని వెంకటేశ్వర్ రావు, నాయకులు వొళ్లెం మల్లేశం, అల్లాల ఆనంద రావు, రియాజ్ ఖాన్, రిజ్వాన్, రమణ తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రానికి చెందిన దీటి నర్సయ్య సెల్‌ఫోన్ పోగొట్టుకోగ పోలీసులకు ఫిర్యాదు అయ్యాడు. బుధవారం పోలీసులు మొబైల్ ఫోన్ టెక్నికల్ సహాయంతో లోకేషన్ ట్రేస్ చేసి అక్కపల్లిలో చరవాణి ఉందని గ్రహించారు. బ్లూకోర్ట్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బాధితునికి సెల్‌ఫోన్‌ను ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి చేతులమీదుగా అప్పగించారు. బ్లూకోర్ట్ సిబ్బందికి బాధితుడు కృతజ్ఞతలు తెలపారు.

# మంచిర్యాల కార్పోరేషన్‌లో అభివృద్ధి చూసి కాంగ్రెస్‌కే పట్టం కట్టండి

### జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్‌రావు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు గెలిచిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంధని ఈ అభివృద్ధి చూసి అన్ని డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్‌రావు కోరారు. బుధవారం మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ ప్రచారంలో మొదటి రోజున 42, 43, 44, 56 వార్డులలో  పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. వార్డులలో ఇంటింటికి వెళ్తు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేసిన ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. అలాగే మంచిర్యాల పట్టణంలో చిరస్థాయిగా నిలిచే వైకుంఠధామం నిర్మాణం, మాతాశిశు ఆసుపత్రి, మెడికల్ కళాశాల, రోడ్ల విస్తరణతో పాటు అందరికి రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ ఇలా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఇప్పటికే ఎమ్మెల్యే మంచిర్యాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని , నిరంతరం ప్రజల పక్షాన ఆలోచించే ఎమ్మెల్యే భవిష్యత్‌లో మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంచిర్యాలలోని అన్ని డివిజన్‌ల కాంగ్రెస్ అభ్యర్థులను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించి మేయర్ స్థానంను కైవసం చేసుకునేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో 42 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి చిందం సత్యవతి శ్రీనివాస్, 43 వ డివిజన్ అభ్యర్థి చిలువేరు జ్యోతి శ్రీనివాస్, 44వ వార్డు అభ్యర్థి కొమకుల కిషన్, 56వ వార్డు అభ్యర్థి నల్ల శంకర్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం చేశారు. ఇదిలా ఉండగా 59వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మాదంశెట్టి సత్యనారాయణ పెద్ద ఎత్తున ఆనుచరులు, కార్యకర్తలతో ప్రచారం నిర్వహించి ఇంటింటి వెళ్తు తనకు మరో సారి మున్సిపల్ కార్పోరేటర్‌గా అవకాశంకల్పించాలని కోరారు. కాగా అంతకు ముందు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు నివాసంలో మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 11, 42 వార్డుల నుండి బిఆర్‌ఎస్‌కు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలను కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బ్యాలెట్ పేర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసే శారదప్రింటింగ్ ప్రెస్‌ను కలెక్టర్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్‌తో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్‌లలో 240 మంది , బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 173 మంది, చెన్నూర్ మున్సిపల్  పరిధిలో 18వార్డులలో 107 మంది, క్యాతనపెల్లి మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులలో 113 మంది, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో 60 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని ఒక మున్సిపల్ కార్పోరేషన్, నాలుగు మున్సిపాలిటీలలో మొత్తం 693 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈ నేపధ్యంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని, ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరుగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ ఉన్నట్లయితే, 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పండ్లు అమ్మి ప్రచారం నిర్వహించిన మాదంశెట్టి



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌లో బుధవారం దాదాపు అన్ని వార్డులలో ప్రచారాన్ని అన్ని పార్టీల కార్పోరేటర్ అభ్యర్థులు మొదలు పెట్టేసారు. ఎవరికి స్టైల్‌లో వారు వ్యూహ ప్రతివ్యూహాలను రచిస్తు కార్పోరేటర్ పదవి వరించేందుకు ఆయా వార్డులోని ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. పార్టీల అభ్యర్థులు ఆయా పార్టీల నాయుకలు, కార్యకర్తలతో పాటు కుటుంబసభ్యులతో  కలిసి ప్రచారాన్ని హోరెత్తించే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా బుధవారం మంచిర్యాల 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాదంశెట్టి సత్యనారాయణ తన దైన శైలిలో పెద్ద ఎత్తున మహిళలు, కుటుంబసభ్యులతో ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మార్కెట్ ఏరియాలో పండ్లు అమ్మే ఓటర్లను తనకు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూనే అక్కడే పండ్ల దుకాణంలో పండ్లు అమ్మి మరీ ప్రచారాన్ని నిర్వహించి అందరిని ఆకర్షించారు. తాను గత 20 సంవత్సరాలుగా నాలుగు పర్యాయాలు మున్సిపల్ ఏరియా, ఐబి ఏరియాలో వార్డు కౌన్సిలర్‌గా వార్డును క్రైంలెస్ వార్డుతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కార్పోరేటర్‌గా ఈ సారి 11వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో 59వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్నానని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తనకు తాను చేసిన అభివృద్ధితో పాటు ఎమ్మెల్యే కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్‌రావు ఆశీస్సులతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# కార్పొరేషన్ అభివృద్ధి చెందాలంటే బిజెపి గెలవాలి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్ కోరారు. బుధవారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చార్జిసీటుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గంలో ప్రజాపాలన గాడి తప్పిందని దీంతో ప్రజలు రకరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులకు అధికారమనేది ఇవ్వాల ఉంటుంది రేపు పోతుంది కానీ ప్రజలకు మేలు చేయాలనేదే నాయకులకు ఉండాల్సిన లక్షణం అన్నారు. ఇక్కడ నుండి దాడులు ఎదుర్కొన్న వారు ఎందరో ఆదిలాబాద్ జైలుపాలై ఎంతో మంది తాను పరామర్శనకు వెళ్లానని, వారు చెబుతున్న బాధలు విన్నప్పుడు తన గుండె బరువైపోయేలా ఉన్నట్లు ఇలాంటి పరిస్థితుల్లో ఈ సారి జరిగే కార్పోరేషన్ ఎన్నికల్లో ఓడించాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావును ఉద్దేశించి అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌లో మెజార్టీ డివిజన్‌లలో బిజెపి అభ్యర్థులను ప్రజలు ఒక సారి అశకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. మంచిర్యాల ప్రజలకు అర్థమయ్యే విధంగా 15 అంశాలను చార్జిషీట్‌లో పొందు పరిచామని తెలిపారు. బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్, గోమాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్, కృష్ణమూరిపాల్గొన్నారు.

# మంచిర్యాల ఆర్యవైశ్య కార్పొరేట్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటుకం హరీష్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌లో ఈ నెల 11న జరుగనున్న ఎన్నిక బరిలో నిలిచిన ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు ఏ పార్టీలో ఉన్నప్పటికి వారిని గెలిపించుకోవాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటుకం హరీష్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ 59 వార్డు నుండి మాదంశెట్టి సత్యనారాయణ, 43వ వార్డు నుండి చిలువేరు జ్యోతి శ్రీనివాస్‌లకు పార్టీ టిక్కెట్ ఇచ్చి బరిలో దించినట్లు తెలిపారు. ఆర్యవైశ్యులకు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఇద్దరికి కార్పోరేటర్ల పోటీకి అవకాశం ఇవ్వడం హర్షనీయం అన్నారు. మంచిర్యాల నియోజకవర్గంతో పాటు మంచిర్యాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా తమ సామాజిక వర్గం  నుండి బరిలో ఉన్న అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం  చేశారు. వైశ్యులు ఎక్కడ పోటీచేసినా వారిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. 59వ వార్డు నుండి బరిలో ఉన్న మాదంశెట్టి సత్యనారాయణ గత 20 సంవత్సరాలుగా కౌన్సిలర్‌గా అన్ని విధాలుగా వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆభివృద్ధి చూసి ప్రజలు ఆదరిస్తారని అన్నారు. అలాగే అనేక సేవా కార్యక్రమాలలో ముందువరుసలో ఉంటున్న చిలువేరు జ్యోతి శ్రీనివాస్ 43వ వార్డు నుండి బరిలో ఉన్నారని వీరిద్దరిని గెలిపించాలని రెండు డివిజన్‌ల ఓటర్లను హరీష్ కోరారు.

# 5 నుండి నియోజకవర్గస్థాయి సీఎం కప్ పోటీలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధాకార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించాలన్న ఉద్దేశ్యంతో సీఎం కప్ 2026 పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు జుక్కల్ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహించబడతాయని రెవెన్యూ డివిజనల్ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ క్రీడల్లో భాగంగా జుక్కల్ ఈనెల 5న జడ్పీహెచ్ఎస్ జుక్కల్‌లో ఉదయం 9 గం.లకు వాలీబాల్ పోటీ, ఈనెల 6న కబడ్డీ, ఖోఖో, ఈనెల 7న జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి .జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అథ్లెటిక్స్ నిర్వహించబడతాయని ఆర్డీఓ పేర్కొన్నారు.

# పిట్లం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పి



**ప్రజాపక్షం/పిట్లం:** కామారెడ్డి జిల్లా  ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం సాయంత్రం పిట్లం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశీలించి పోలీసు సిబ్బందితో మాట్లాడి రోల్ కాల్ ప్రాముఖ్యతను తెలియజేశారు. అదేవిధంగా వారు నిర్వహిస్తున్న విధుల వివరాలు తెలుసుకున్నారు. మండలంలో క్రైం రేట్ తగ్గించేందుకు కృషిచేయాలని ఎస్సైని ఆదేశించారు. అంతకుముందు పోలీసు సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట బాన్సువాడ డీఎస్పీ విఠల్‌రెడ్డి ఉన్నారు.


# పిట్లంలో భక్తి శ్రద్ధలతో షబ్ ఏ బరాత్

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలో బుధవారం ముస్లీం సోదరులు షబ్ ఏ  బరాత్ పర్వదినాన్ని ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారి ఆధ్యాత్మిక పండితులు మౌలానా రఖిబ్ ముఖ్య అథితిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ రాత్రి అత్యంత పవిత్రమైనదని, అల్లాహ్ తన భక్తుల పాపాలను క్షమించి, వారి జీవనోపాదిని నిర్ణయించే రాత్రి అని వివరించారు. ప రతీ ఒక్కరు అల్లాహ్ కరుణ కొరకు వేడుకోవాలని, ధర్మ బద్ధమైన జీవితాన్ని గడపాలని కోరారు. అనంతరం మౌలానా రఖిబ్ ప్రత్యేక ప రార్థనలు చేస్తూ దేశంలో శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించండి

### బిఆర్ఎస్ రాష్ట నాయకుడు  విజిత్‌కుమార్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** రాబోయే మంచిర్యాల కార్పోరేషన్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కార్పోరేషన్ పరిధిలోని 22, 27, 29, 54.55 డివిజన్‌లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నెల 11 న జరుగున్ను మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓటు వేస్తే అధికారంలోకి వచ్చాక ఆ హామాలన్నింటిని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రధానంగా మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు వల్ల సాధ్యం అవుతుందని అన్నారు. ఆయా డివిజన్‌ల అభ్యర్థులు, బిఆర్ఎస్, టిజిబికెఎస్ నాయుకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్మల్ గడ్డపై 'అల్లోల' గర్జన.. కాంగ్రెస్ విజయమే లక్ష్యం

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హోరెత్తిన నాయుడువాడ,బంగాల్పేట్,వెంకటాద్రిపేట్..వార్డుల వార్డునా మాజీ మంత్రికి ఘనస్వాగతం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ మున్సిపల్ సమరం క్లైమాక్స్‌కు చేరుకుంది.పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన మాజీ మంత్రి శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం స్వయంగా రంగంలోకి దిగడంతో ప్రచారం పతాక స్థాయికి చేరింది.బుధవారం సాయంత్రం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన నిర్వహించిన సుడిగాలి పర్యటనకు ప్రజలు నుండి అపూర్వ స్పందన లభించింది.వార్డు నెంబర్ 2 నాయుడువాడ మొదలుకొని,గుల్జర్ మార్కెట్ వరకు అల్లోల ప్రచారం విజయవంతంగా సాగింది.నాయుడువాడలో ప్రజా ప్రవాహం మధ్య వార్డు నెంబర్ 2 కాంగ్రెస్ తరుపున ఇంద్రకరణ్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి మంగళ నీరాజనాలు పలికారు.ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే వార్డులన్నీ మోడల్ వార్డులుగా మారుతాయని స్పష్టం చేస్తూ,కృష్ణ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి కౌన్సిల్‌కు పంపాలని ప్రజలను కోరారు.నాయుడువాడ అనంతరం మాజీ మంత్రి తన ప్రచారాన్ని వేగవంతం చేస్తూ సాయంత్రం వేళ వరుసగా నాలుగు కీలక వార్డుల్లో పర్యటించి అభివృద్ధిపై హామీలు ఇచ్చారు.వార్డు 5బంగాల్పేట్,బోయవాడలో జరిగిన ప్రచారంలో బడుగు,బలహీన వర్గాల సం క్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం వార్డు 6 వెంకటాద్రిపేట్ పర్యటనలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం యువత, మహిళలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వార్డు 26 బాలాజీవాడ,బ్రహ్మపురిలో జరిగిన సభకు భారీగా జనం తరలిరాగా,కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.రాత్రి వేళ వార్డు 27 గుల్జర్ మార్కెట్‌లో జరిగిన ప్రచారంలో వర్తక,వ్యాపార వర్గాలు అల్లోలకు ఘన స్వాగతం పలికాయి. నిర్మల్ పట్టణాన్ని వాణిజ్య పరంగా మరింత అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.ప్రచారంలో భాగంగా ఇంద్రకరణ్ రెడ్డి ప్రసంగిస్తూ నిర్మల్ అంటేనే అభివృద్ధికి మారుపేరుగా మార్చామని,గతంలో తాము చేసిన పనులు నేటికీ కళ్లముందే ఉన్నాయని గుర్తు చేశారు.భవిష్యత్తులో నిర్మల్ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడమే తమ లక్ష్యమని,అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రభుత్వ పథకాలు,నిధులు



నేరుగా వార్డులకు అందుతాయని వివరించారు. ప్రత్యర్థి పార్టీల మాటలను నమ్మవద్దని,అభివృద్ధి చేసే పార్టీకే ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల వేళ మాజీ మంత్రి స్వయంగా వార్డులన్నీ చుట్టేస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల్లో కొత్త జోష్ కనిపిస్తోంది.భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు,యువకులు,పార్టీ అభిమానులతో ప్రచార వీధులన్నీ కాంగ్రెస్ జెండాలతో రెపరెపలాడాయి.ఈ పర్యటనతో నిర్మల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,పార్టీ శ్రేణులు,వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మల్‌లో కాంగ్రెస్ ఎన్నికల జైత్రయాత్ర : ఆలయాల్లో పూజలు

### వార్డుల్లో ఇంటింటి ప్రచారంతో హోరెత్తించిన కూచాడి శ్రీహరిరావు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం పతాక స్థాయికి చేరింది.నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.ఈ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టే ముందు ఆయన బంగల్‌పేట్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో నిర్మల్ పురపాలక సంఘంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం బాలాజీ వాడలోని ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవరకోట దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి,అభ్యర్థులందరూ ఘన విజయం సాధించాలని మొక్కుకున్నారు.భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన పట్టణంలోని ప్రధాన వార్డుల్లో ఉత్సాహంగా సాగింది.ప్రచారంలో భాగంగా 18వ వార్డు మంజులపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి చేనిగరపు నరేష్ తరపున శ్రీహరిరావు ఇంటింటి ప్రచారం చేపట్టారు.ప్రతి ఇంటి గడప తొక్కి ఓటర్లను కలిసి,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించి,అఖండ మెజారిటీతో హస్తం గుర్తును గెలిపించాలని అభ్యర్థించారు.అలాగే 19వ వార్డు మహిళా అభ్యర్థి శ్రీమతి అయిండ్ల రోజారాణి రమేష్ గెలుపు కోరుతూ విస్తృతంగా పర్యటించారు.వార్డుల్లోని మౌలిక వసతుల కల్పనకు,పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ అభ్యర్థులు పనిచేస్తారని ఆయన హామీ ఇచ్చారు.ప్రచారంలో భాగంగా 11వ వార్డు వెంకటాపూర్ అభ్యర్థి హేమసుధ నరేష్ ఎన్నికల కార్యాలయాన్ని సందర్శించి ప్రచార సరళిని అడిగి తెలుసుకోగా,15వ వార్డు ఈద్గాం ప్రాంతంలో అభ్యర్థి అంబాజీ రాథోడ్ ప్రచార తీరును పరిశీలించి ఆయనను అభినందించారు.జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్,పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, ఆలయ చైర్మన్ కుడకల శ్రీకాంత్,గంగోని భూరజ్, కొ ండ శ్రీనివాస్,పెండ్డం శ్రీనివాస్,తోట సర్సయ్య, ఆకుల హరీష్,కొట్టె





శేఖర్,మాజీ ఎంపీటీసీ నర్సారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ పోశెట్టి,గద్దింటి ప్రశాంత్ వంటి ప్రముఖ నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.పట్టణంలోని ప్రతి గల్లీలోనూ కాంగ్రెస్ నినాదాలు మార్మోగుతుండటంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.వార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని,ప్రజలు ఇచ్చే,ప్రతి ఓటు నిర్మల్ భవిష్యత్తును మారుస్తుందని నాయకులు ఉద్ఘాటించారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని చౌడమ్మ కొండూరు బైపాస్ రోడ్డు వద్ద ఎదురు ఎదురుగా రెండు మోటల్ సైకిల్ ఢీ కొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో జిల్లా ఆసుపత్రికి తరలించారని ఎస్ఐ శ్యామ్ రాజ్ తెలిపారు. తీవ్ర గాయాలు అయిన సాగర్ బుధవారం ఆసుపత్రిలో మృతి చెందాడని ఆయన చెప్పారు. ఈ మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## ఆర్మూర్‌లో ప్రచారంలో జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పట్టణంలోని పలు వార్డులలో జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం బుధవారం నిర్వహించారు. అభివృద్ధి చూసి అభ్యర్థిని చూసి ప్రజలు ఓటు వేయాలని తెలిపారు. షాబాద్ తెలంగాణ తొ లి సి ఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలందరూ టీఆర్ఎస్ పార్టీ తరపున నిలుచున్న అభ్యర్థులకు ఆశీర్వదించాలన్నారు.

# అవగాహనతోనే మార్పు సాధ్యం..

### జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** ''అరైవ్ అలైవ్'' లో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ నూతనంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోడ్డు ప్రమాదంలో అతివేగంతో ప్రమాదానికి గురైన కారును వాహనదారులకు కనిపించే విధంగా ''కుప్టి ఘాట్'' రోడ్‌లో ఏర్పాటుచేసి ఈరోజు దానిని ప్రారంభించడం జరిగింది.ఈ సంవత్సరం ప్రమాదాలను తగ్గించి ప్రాణం విలువ తెలిపాలని ప్రజలకు అవగాహనతోనే సాధ్యమవుతుందని వివిధ రకాలైన ప్రజా హిత కార్యక్రమాలతో ప్రజలకు చేరుకోవడం జరుగుతుంది.అందులో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వేగం వల్ల ప్రాణం పోతుందనే విషయాన్ని తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు.ప్రజలు వీటిని దృష్టిలో ఉంచుకొని వేగాన్ని తగ్గించి,వాహన నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.ముఖ్యంగా రాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్,ఓవర్ స్పీడ్ లాంటివి చేయకుండా ఉండాలని తెలిపారు.మద్యం మత్తులో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలకు గురవ్వా అవకాశాలు ఉంటాయని గుర్తు చేశారు.ఒక్క క్షణం నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి కారణమవుతుందని విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ప్రతి వాహనదారుడు గమనిస్తూ వాహనాన్ని నడపాలని తెలిపారు.ఇలాంటి వాటిని చూసి నేర్చుకొని ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని తెలిపారు.ఈ కారును జిల్లా పోలీసులు,కేఎన్ఆర్ హైవే సంస్థ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ సంస్థ సిబ్బంది ఇచ్చోడా సీఐ బండారి రాజు,నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మే 13న పాలిసెట్ నిర్వహణ

**ప్రజాపక్షం / నందిపేట్ :** ప్రభుత్వ సాంకేతిక కళాశాలలో చేరడానికి మే 13న ప్రవేశ ప్రకటన ఉంటుందని ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు ఏప్రిల్ చివరి తేది ఉంటుందని, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చెప్పారు. నందిపేట్‌లో మెకానికల్, ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్, కంప్యూటర్ మూడు సంవత్సరాల కోర్సు ఉంటుందని 60 సీట్ల చొప్పున ఉన్నాయని చెప్పారు.



## పూరి జగన్నాథ్ వెళ్లిన నిర్మల్ డిపో బస్సులు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి బుధవారం రోజు 2 బస్సులు పూరి జగన్నాథ్ వెళ్లినట్లు డిపోమేనేజర్ కే.పండరి తెలిపారు.ఈ బస్సులు నిర్మల్ నుండి అన్నవరం సత్యనారాయన టెంపుల్,సింహాచలం అప్పన్న,అర్సవెల్లి సూర్యనారాయణ టెంపుల్, పూరి జగన్నాథ్ టెంపుల్,కోణార్క్ సన్ టెంపుల్,విశాఖ పట్నం బీచ్ ద్వారకా తిరుమల చూసుకొని తిరిగి 9వ తేదీ నిర్మల్ చేరుకుంటుంది.ఆర్టీసీని ఆదరించి రెండు బస్సులు ఫుల్ చేసిన(ప్రయాణికులకు)భక్తులకు ధన్యవాదాలు అని డిపోమేనేజర్ తెలిపారు.మార్చిలో మళ్లి పూరి జగన్నాథ్,అయోధ్య,కాశి,రామేశ్వరం,గోవా,కొల్హాపూర్, పండరిపూర్,తుల్జాపూర్ టూర్‌లు ఉంటాయని భక్తులు సద్వినియోగ పరచుకోవాలని ఆయన తెలిపారు.పూజలు నిర్వహించి ఈ బస్సులను ప్రారంభించారు.ఎస్.టి.ఐ శకుంతల,రిజర్వేషన్ ఇంచార్జ్ టి.వి.రమణ,ఆర్.గంగాధర్,డి.గంగన్న భక్తులు పాల్గొన్నారు.

## నిర్మల్ 15వ వార్డులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం షురూ

### అభ్యర్థి అంబాజీ రాథోడ్ గెలుపే లక్ష్యంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ పిలుపు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని,తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ పేర్కొన్నారు.నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంబాజీ రాథోడ్ గెలుపే లక్ష్యంగా ఆయన ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సిద్ధాపూర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం,ఈద్గాం ప్రాంతంలోని ఎస్సీ,బీసీ కాలనీల్లో పర్యటించారు.ప్రచారం సందర్భంగా ఓటర్లను కలిసి వారి సమస్యలను,ప్రభుత్వం పట్ల ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సహకారంతో ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి అంబాజీని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ప్రతి ఓటరును కలిసి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని,అంబాజీ రాథోడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని రాజేశ్వర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గజేందర్,దేవరకోట ఆలయ మాజీ అధ్యక్షుడు ఆమెడ శ్రీధర్,స్వర్ణ ప్రాజెక్టు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సంతోష్,విజయ్,వెంకటరమణ,రవీందర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగని డిలక్స్ బస్సులు పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రతినిత్యం నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన ఆర్టీసీ డీలక్స్ బస్సులు మోర్తాడ్ మండల కేంద్రంలో ఆపడం లేదని మండల వాసులు ఆరోపిస్తున్నారు. అలాగే నిజామాబాద్ జిల్లా బస్సులే కాకుండా ఇతర జిల్లాల డీలక్స్ బస్సులు సైతం మోర్తాడ్‌లో ఆపకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని నిజామాబాద్ నుంచి మోర్తాడ్ వచ్చే ప్రయాణీకులే గాని మెట్పల్లి కరీంనగర్ నుంచి మోర్తాడ్ వచ్చే ప్రయాణీకులకు గాని మోర్తాడ్ డీలక్స్ బస్సు ఆపకపోవడంతో నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై ఎన్నోసార్లు ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇంత పెద్ద మోర్తాడ్ మండల కేంద్రంలో డీలక్స్ బస్సులు ఆపకపోవడం ఏంటని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గత 30సంవత్సరాల క్రితమే రాష్ట్రానికి చెందిన ఆర్టీసీ బస్సులు కాకుండా మహారాష్ట్రకు చెందిన బసుసలు కూడా మోర్తాడ్ బస్టాండ్‌లో ఆపేవారని ప్రస్తుతం ఇప్పుడు రాష్ట్ర ఆర్టీసీ డీలక్స్ బస్సులను ఆపకపోవడం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా డీలక్స్ బస్సులు ఆపకపోవడంతో సుదూర ప్రాంతాలలో పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ఇబ్బంది కలుగుతుందని రవాణ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా ప్రజల మేలు కోరి మోర్తాడ్ బస్టాండ్‌లో డీలక్స్ బస్సులతో పాటు అన్ని రకాల బస్సులను నిలిపి ప్రయాణికులను తీసుకెళ్లాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్‌ను ఆర్టీసీ ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవా రం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారిగా పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు .మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు.నిర్మాణాలు మందగించిన ప్రాంతాల్లో లబ్దిదారులతో మాట్లాడుతూ,నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని తెలిపారు.నీటిపారుదల వివరాల గణాంక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.నీటిపారుదల వివరాల సర్వేపై తహసిల్దార్ లు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.అనంతరం పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో,మౌలిక సదుపాయాల నిర్మాణాలకు ఇసుక కొరత తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులు త్వరిత గతిన పూర్తి చేస్తూ ఉండాలని తెలిపారు.మండలాల వారిగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తుల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు.కళ్యాణలక్ష్మి ,షాది ముబారక్ దరఖాస్తులతో పాటు ఇతర పౌర సేవల గుర్తింపు పత్రాలు వెంటవెంటనే జారీ చేస్తూ ఉండాలని తెలిపారు.పెండింగ్



ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,ఆర్డీఓ రత్నకళ్యాణి ,హౌసింగ్ ,రెవెన్యూ అధికారులు,ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామాజిక న్యాయ (సోషల్ జస్టిస్ డే) దినోత్సవం

**ప్రజాపక్షం/నిర్మల్ కలేక్టరేట్ :** అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులతో కలిసి,సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మాట్లాడుతూ,విద్యార్థి దశ నుంచే హక్కులు,సామాజిక న్యాయంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలిని తెలిపారు.సమాజంలోని బలహీన వర్గాలతో పాటు,అందరికీ సమ న్యాయం అందాలని తెలిపారు.సామాజిక న్యాయం అనేది ప్రజల హక్కు అని పేర్కొన్నారు. పలువురు విద్యార్థులు సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ఉపన్యాసాలు ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని,నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్,అధికారులు బహుమతులు అందించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతిగృహాల్లో సౌకర్యాల వివరాల నమోదు కొరకు రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు.తహసిల్దార్లు



,మండల ప్రత్యేక అధికారులు ఇక నుంచి,ప్రభుత్వ వసతి గృహాలు సందర్శించినప్పుడు,అన్ని వివరాలు ఫోటోలతో పాటుగా నమోదు చేయాలని అన్నారు.ఈ యాప్ ద్వారా వసతి గృహాల సమగ్ర వివరాలు సులభంగా నమోదు చేయడంతో పాటు,వసతుల మెరుగుదలకు ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.ఈ యాప్‌ను జిల్లాల్లో పైలట్ కార్యక్రమం కింద ఉపయోగిస్తున్నామని,ఇక్కడ విజయవంతమైతే,రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాప్‌ను అమలు పరచడానికి వీలుంటుందని అన్నారు.ఈ యాప్‌ను వినియోగిచేటప్పుడు,అధికారులకు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైనా,ఏవైనా సలహాలు ఉన్నా అధికారులు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఫైజాన్‌అహ్మద్,కిషోర్‌కుమార్,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేశారు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** 20వ వార్డులో ఆర్మూర్ మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్సెర్ పార్టీని నమ్మి నాయకులు బిఫామ్ ఇస్తామని చెప్పి నమ్మకద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం రెండు సంవత్సరాలుగా 24 గంటలు క్షమించాలన్నారు. ఇంత శ్రమించిన కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ తనకు అన్యాయం చేశారని తెలిపారు. ఇండిపెండెంట్‌గా గెలుపొందుతానని తెలిపారు.

## పుష్కర ఘాట్ నిర్మాణంకు దేవాదాయ శాఖ స్థల పరిశీలన

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామ శివారులోని గోదావరి నది తీరంలో పుష్కర ఘాట్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు మంగళవారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్, ఇన్స్‌స్పెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి స్థలాన్ని పరిశీలించారు. యంచ గ్రామంలో ఉన్న జగధాత్రి ఆలయం ట్రస్టు సభ్యులు, గోదావరి తీరాన పుష్కర ఘాట్ నిర్మించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే స్థల పరిశీలన చేసి నివేదిక అందచేయాలని కలెక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు పనులను వేగవంతం చేశారు. ఇప్పటికే ఇరిగేషన్ అధికారులు ఘాట్ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు. తాజాగా దేవాదాయ శాఖ అధికారులు సైతం సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ఆధ్యాత్మిక కోణంలో ఈ ప్రాంత ప్రాముఖ్యతను అంచనా వేశారు. గోదావరి నదికి ఒకవైపు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర ఉండగా, అక్కడ ఇప్పటికే పుష్కర ఘాట్లు అందుబాటులో ఉన్నాయి. అదే నదికి



అవతలి వైపు ఉన్న యంచ గ్రామంలో జగధాత్రి దేవి ఆలయం, గ్రామ శివారులో పురాతన విఠలేశ్వర స్వామి ఆలయం ఉండటంతో ఈ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ఘాట్ నిర్మిస్తే భక్తులకు స్నానాదులు ఆచరించడానికి, పితృదేవతలకు తర్పనాలు, గోదావరి పుష్కరాలకు సౌకర్యంగా ఉండటమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని స్థానికులు భావిస్తున్నారు. ఈ పరిశీలన నివేదికను త్వరలోనే కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఆర్థిక స్వావలంబనలో కృత్రిమ మేథ అవసరం ఎంతో ఉంది

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** శాతవాహన విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగ ఆద్వర్యంలో భారత ఆర్థిక వ్యవస్థపై కృత్రిమ మేధస్సు యొక్క ప్రభావం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సుసెమినార్ హాలులో ఘనంగా ప్రారంభమయ్యింది. జాతీయ సదZస్సు ప్రారంభోత్సవానికి సభాధ్యక్షులుగా ఆచార్య సతీష్ కుమార్, కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ రిజిస్ట్రార్ చిట్టేడి కృష్ణారెడ్డి, ఓఎస్‌డి టు వసి డాక్టర్ డి.హరికాంత్, ఆర్ట్స్, లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.పద్మావతిలు ముఖ్య అతిధులుగా హాజరై సదస్సు అంతర్జాతీయ జర్నల్‌ను ఆవిష్కరించారు. ప్రస్తుతం ఎల్రక్టానిక్ సెమీ కండక్టర్ రంగంలో కృత్రిమ మేధస్సు విరివిగా ఉపయోగిస్తున్నారని, శాస్త్ర సాంకేతిక రంగంలో కృత్రిమ మేధస్సు టూల్స్‌ను ఉపయోగించి ఆర్థిక వ్యవస్థలో వృద్ధి రేటును సాధించవచ్చని వివరించారు. కృత్రిమ మేదస్సుతో సమాచార రంగంలో వస్తున్న డిజిటల్ మార్పులను, ఆర్థిక వ్యవస్థలో జరుగుతున్న అభివృద్ధిని భవిష్యత్తులో చేయాల్సిన పరిశోధనలను వివరించారు. డా.హరికాంత్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ రంగాలలో మొబైల్ వాడకం, ఆర్థిక చెల్లింపులు తదితర కార్యక్రమాలలో కృత్రిమ మేధస్సు ప్రభావం మెండుగా ఉందన్నారు. ఆచార్య చిట్టేడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నత్య జీవితంలో సమాచార విశ్లేషణ, సేకరణ వంటి కార్యక్రమాలలో కృత్రిమ మేధస్సు యొక్క ప్రభావం ఉందని, పారిశ్రామిక సేవా రంగాలలో కృత్రిమ మేధస్సు ముందంజలో ఉందని పేర్కొన్నారు. జీవితంలో కృత్రిమ మేదస్సు ఉపయోగం ఎంతో ఉందని వివరించారు. సెమినార్ కన్వీనర్ అర్థశాస్త్ర విభాగ అధిపతి డా.కె.శ్రీవాణి, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆచార్య ఎం. వరప్రసాద్, ఆచార్య సూరెపల్లి సుజాత, వైస్ ప్రిన్సిపాల్ డా. మహ్మద్ అబ్రారుల్ బాకీ, డా.జాఫర్, డా.ఉమేరా తస్లీమ్, డా.మునావర్, డా.డి.సత్యనారాయణ, డా.విద్యాసాగర్, అధ్యాపకులు, పరిశోధకులు, విధ్యార్థులు పాల్గొన్నారు. పలువురు పరిశోధకులు, అధ్యాపకులు వివిధ అంశాలపై 20 వ్యాసాలను సమర్పించారు.

# బీఆర్ఎస్‌ది అభివృద్ధివాదం

### కాంగ్రెస్, బీజేపీలది అధికార అవినీతి, అరాచకం

### కాంగ్రెస్ బీజేపీల అవినీతికి ఆర్మూర్ అడ్డా

### పలు వార్డుల్లో ఇంటింటికి తిరిగి జీవన్‌రెడ్డి ప్రచారం



**ప్రజాపక్షం/ఆర్మూర్:** కాంగ్రెస్, బీజేపీలది అధికార మదం, అవినీతి, అరాచకమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం జీవన్‌రెడ్డి ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని విస్తృతం ప్రచారం నిర్వహించారు. ఆర్మూర్ పట్టణ ప్రజలు జీవన్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. అన్నా మీరున్నప్పుడే మంచిగుండే మిమ్మల్ని ఓడించి తప్పు చేశామంటూ పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఉదయం నుంచి రాత్రి వరకు విరామం లేకుండా ప్రచారం నిర్వహిస్తున్న 13వ వార్డు రాము, 35 వార్డులో నర్సయ్య, 15వ వార్డులో మట్టెల శ్రీమాలిక ప్రవీన్ 7వ వార్డులో క్రాంతిగౌడ్, 8వ వార్డులో శారద దినేష్, 9వ వార్డులో ఇనోచ్ పాల్(బబ్లు)లను గెలిపించి ఆర్మూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండాను ఎగరేయాలని జీవన్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రజా వైదమని అభివర్ణంచారు. అద్భుతమైన పాలనతో ఆయన దేశాన్నే కదలించారన్నారు. మళ్లీ కారే రావాలి, సారే కావాలి, ఈ అబద్ధాల కాంగ్రెస్ జిత్తుల మారి బీజేపీ పోవాలని వర్గాల ప్రజలు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే మళ్లీ అభివృద్ధి బాటలో ఆర్మూర్ పట్టణం పురోగమిస్తుందన్నారు. ప్రజలు అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని అర్జించారు. ముచ్చటగా మూడోసారి ఆర్మూర్‌లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని జీవన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించటంలో సంఘం మొదటిస్థానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో సంఘం మొదటిస్థానంలో ఉందని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీన్‌కుమార్, కృష్ణారెడ్డిలు అన్నారు. బుధవారం రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీన్‌కుమార్, కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో సంఘం మొదటిస్థానంలో ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించటంలో తగిన బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జిల్లా కార్యవర్గ సభ్యులను మండలా ల బాధ్యులను తమ పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యలను తీర్చటంలో సహాయ సహకారాలందించాలని సూచించారు. ప్రవీన్‌కుమార్, కృష్ణారెడ్డి, సాయిలు, ప్రతిభ, జ్యోతి, రవీందర్, సత్యనారాయణ, మురళి, గోపాల్, ఆంజనేయగౌడ్, నరేందర్ పాల్గొని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.

# నిజాయితీ సింహం అవినీతి అనకొండ మధ్య పోటీ

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కార్యాలయాలు ప్రారంభం

**ప్రజాపక్షం/కరీంనగర్:** మాజీ మేయర్ సునీల్ రావు పెద్ద గజదొంగ అవినీతి తిమింగులమని 42వ వార్డు ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. కరీంనగర్ మేయర్ గా పనిచేసిన సమయంలో వందల కోట్లు అక్రమంగా సంపాదించి 22 ఏసీలతో పెద్ద అత్యధిక పెద్ద బంగ్లా నిర్మించుకున్నారని ఆరోపించారు. డొక్కు స్కూటర్పై తిరిగిన వ్యక్తి వందల కోట్లకు అధిపతి అయ్యారని మండిపడ్డారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ లో గణేష్ నగర్ లో సిపిఐ అభ్యర్థి పార్టీ డివిజన్ కార్యాలయాన్ని రాజేందర్రావు ప్రారంభించారు. 40 వ డివిజన్ లో బత్తిని శ్రీదేవి కన్నయ్య గౌడ్. నాలుగో డివిజన్లో బెజ్జంకి శ్రీనివాస్..49 వ డివిజన్లో, 42 వ డివిజన్లో డాక్టర్ రాజన్న.. జ్యోతి నగర్ లో కర్రె పావని ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాలను రాజేందర్ రావు ప్రారంభించారు. ఆయాచోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ప్రజలు నిజాయితీ సింహం డాక్టర్ పంజాల రాజన్నను ఆశీర్వదించి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో కార్పొరేటర్ గా గెలిపించాలని కోరారు. రాజన్నను గెలిపిస్తే కరీంనగర్ నగరంలోనే 42 డివిజన్ ను అద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అవినీతి అనకొండ సునీల్ రావును డివిజన్ ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ అభ్యర్థులు డివిజన్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# రామగుండం రౌడీల పాలైంది: కోరుకంటి




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం నియోజకవర్గం రౌడిల గుండాల పాలైందనీ,రామగుండం లో అభివృద్ధి పేరిట జరుగుతున్నది విధ్వంసమని,రాత్రి పూట దొంగ లాగా మైసమ్మ దేవాలయాలు దుకణాలు కుల్చడం ఇక్కడ నిత్యం జరుగుతుందని రామగుండం లో నియంత పాలన పోవాలంటే మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం 39 వ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి హిందుజా కిరన్ జీ లతో కలసి డివిజన్ లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 2 సంవత్సరాల కాలంలో రామగుండం లో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలగా వ్యవహారిస్తున్నడని రాత్రికి రాత్రే కుల్చవేతలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నడని అన్నారు.చిరు వ్యాపారుల దుకణాలును కుల్చి వారిని రోడ్డుపై పడేశాన్నారు. ప్రశ్నిస్తే కేసులు నీలదిస్తే దాడులు చేయడం ఇక్కడ జరుగుతుందన్నారు.అబద్దాలకు మాసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయ హస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి,100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు.వృద్ధులు,వితంతువులు,బీడీ కార్మికులు,దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు,రైతులకు రుణ మాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమ కారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే వాళ్లను నీలదీయాలన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు నడిపెల్లి మురలీధర్ రావు, నారాయణ,దాసు, మారుతి ,తదితరులు పాల్గొన్నారు.

**– బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ :** రామగుండం పట్టణానికి చెందిన మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్ బుధవారం మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చంద్ర ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కౌశిక్ హరి, నడిపెల్లి మురలీధర్ రావు, గోపు ఐలయ్య యాదవ్, బొడ్డుపల్లి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహనతోనే రక్షణ




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్న పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆద్వర్యంలో బుధవారం అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ వంశీ చేతన మాట్లాడుతూ మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్యాన్సర్ ప్రాథమిక లక్షణాలు, స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. జీవనశైలిలో మార్పులు, సమతుల్య ఆహారం, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చన్నారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని కోరారు. ఐఎంఏ కరీంనగర్ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ మాట్లాడుతూ సమాజంలో క్యాన్సర్ అంటే భయం ఎక్కువగా ఉందని, ఆ భయాన్ని అవగాహనాతోనే అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్ అనేది ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నియంత్రించగల వ్యాధి అని తెలిపారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యదర్శి డాక్టర్ మహేష్ బాబు మాట్లాడుతూ క్యాన్సర్‌పై పోరాటంలో అవగాహనతోనే అత్యంత కీలకమైన ఆయుధమని తెలిపారు. మహిళలు తమ శారీరక లక్షణాల్లో ఏ చిన్న మార్పు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఐఎంఏ ఆద్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ద్వారా సమాజంలో ఆరోగ్య చైతన్యం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డి.వరలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రజిని, హెల్త్ క్లబ్ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి, ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిఎఐ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఆధునిక సదుపాయాలతో రూపుదిద్దుకోనున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ శాఖ నూతన భవన నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. హౌసింగ్ బోర్డు పరిధిలో 35 గుంటల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో ఈ భవనాన్ని నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. కరీంనగర్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు సీఏ రామిడి సంతోష్, సీఏ యర్ర తిరుపతయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీఏఐ జాతీయ అధ్యక్షుడు సీఏ చరణ్‌జోత్ సింగ్ నందా ముఖ్య అతిథిగా హాజరై వేదమంత్రాల నడుమ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీఏఐ ఉపాధ్యక్షుడు సీఏ ప్రసన్న కుమార్ డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సీఏ ముప్పాల శ్రీధర్, సీఏ దయానివాస్ శర్మ, రఘునాథన్ పాల్గొని కార్యక్రమానికి శోభను చేకూర్చారు. దక్షిణ ప్రాంతానికి చెందిన సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు, సీఏ మధుకర్ నారాయణ హిరేగంగే, సీఏ రాజేంద్ర కుమార్ పి, సీఏ శ్రీప్రియా కే తదితరులు హాజరై నిర్మాణ పనులకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు సీఏ వనపట్ల శేఖర్ రెడ్డి, సీఏ గాంద్రెడ్డి శ్రీనివాస్, సీఏ బెక్కంటి అజయ్ కుమార్, సీఏ కారుకురి మల్లేశం, సీఏ మార్గం శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ నూతన భవనాన్ని అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 1000 మంది చార్టర్డ్ అకౌంటెంట్లు, సిఏ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్మార్ట్ క్లాస్‌రూమ్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక సెమినార్ హాల్స్, కాన్ఫరెన్స్ రూమ్స్, శిక్షణ కేంద్రాలు, పరిశోధన సదుపాయాలు, సభ్యుల పరస్పర సమావేశాల కోసం ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని టెక్నాలజీ ఆధారిత శిక్షణా కార్యక్రమాలకు అనుకూలంగా భవనాన్ని రూపుదిద్దనున్నట్లు తెలిపారు.ఈ భవనం నిర్మాణం పూర్తయిన తరువాత కరీంనగర్ మాత్రమే కాకుండా పరిసర జిల్లాల సిఏ విద్యార్థులు, వృత్తి నిపుణులకు ఇది ప్రముఖ శిక్షణా కేంద్రంగా మారనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఏ రంగంలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రాంతానికి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్లు, సిఏ విద్యార్థులు, ఐసీఏఐ సభ్యులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే... బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలి



**ప్రజాపక్షం/జగిత్యాల:** కాంగ్రెస్ పార్టీతో పనిచేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని అంటున్న సంజయ్ కుమార్ ముప్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో బుధవారం విద్యాసాగర్ రావు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాల ఎమ్మెల్యే ఒక రోజు కాంగ్రెస్ అని మరో రోజు బీఆర్ఎస్ అని మాట్లాడడం చూస్తుంటే ప్రజలను మోసం చేయడమేనన్నారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పెల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీలను బీఆర్ఎస్ కైవసం చేసుకునేలా ముందుకు వెళుతున్నామన్నారు. అనంతరం మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్‌లోనే ఉన్నా అనడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ కండువా కప్పుకుని ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఐల్నేని వెంకటేశ్వర్ రావు, నాయకులు వొల్లెం మల్లేశం, అల్లాల ఆనంద రావు, రియాజ్ ఖాన్, రిజ్వాన్, రమణ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాలకు సమాన అవకాశాలు

**జగిత్యాల/ప్రజాపక్షం :** సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సోషల్ జస్టిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు పరుస్తుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగ, చట్ట పరంగా లభించే హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సామాజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవ ప్రదమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. అనంతరం సోషల్ జస్టిస్ డే ప్రతిజ్ఞ నిర్వహించగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, రాజ గౌడు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత, మైనార్టీ అభివృద్ధి అధికారి చిత్రు, సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి రాము తదితరులు ఉన్నారు.

## అధిష్టానం నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక




**ప్రజాపక్షం/కరీంనగర్:** కార్పోరేషన్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో ఎవరి ప్రమేయం లేదని.. అధిష్టానం నిర్ణయం మేరకు అభ్యర్థుల ఎంపిక జరిగినట్లు జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎవరీ వద్ద పైరవీలు చేయలేదని, ఎవరికి డబ్బులు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నవారికి పార్టీ టికెట్లు కేటాయించడం జరిగిందన్నారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో బుధవారం కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్ చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మానకొండూర్ ఎమ్మెల్యే పిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ వ్యలిచాల రాజేందర్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ హౌస్ పెయిడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్ విజయం ఈ రాష్ట్రానికి, ప్రభుత్వానికి పార్టీకి గొప్ప గుర్తింపు తీసుకువచ్చే విజయమని అన్నారు. నాణ్యత గల నాయకులను ఈ రాష్ట్రానికి అందించిన జిల్లా కరీంనగర్ జిల్లా అని, దేశానికి వెన్నె తెచ్చిన పీవీ నరసింహారావు, జువ్వాడి చొక్కా రావు లాంటి ఎంతో మంది నాయకులు ఈ జిల్లా నుండే వచ్చారని అన్నారు. 66 డివిజన్లకు సంబంధించి 340కు పైగా దరఖాస్తు వచ్చినప్పటికీ 66 మందికి టికెట్లు కేటాయించడం జరిగిందని, టికెట్లు ఆశించిన వారు చాలా మంది ఉన్నారని, అందులో సమర్థులైన వారికి తప్పకుండా పార్టీ న్యాయం చేస్తుందన్నారు. జిల్లా పరిషత్, సుడా, సింగిల్ విండో, గ్రంథాలయం ఇతర నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తులకు తప్పకుండా అవకాశాలు ఇస్తామన్నారు.

## మంచినీటి పైప్లైన్‌కి మరమ్మతులు

**ప్రజాపక్షం/ముత్తారం :** రక్షిత మంచినీరు సరఫరా చేసే పైప్లైన్ కి పగులు రావడంతో తాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకు వెంటనే సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్ స్పందించి మరమ్మతులు చేయించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని పలు వీధుల్లో తాగునీటి సమస్యలు ఉండగా బుధవారం సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ప్రత్యేక చొరవ తీసుకొని మరమ్మత్తులు చేయించారు.గత కొన్ని నెలలుగా వార్డు ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని తెలుపగా సర్పంచ్ దగ్గరుండి తాగునీటి పైప్లైన్ లీకేజీలు,మరమ్మత్తులు చేయించి,తాగునీటి సమస్య లేకుండా చేశారు.వారి వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి,సిబ్బంది ఉన్నారు.